
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,24 అక్టోబర్ 2024


# బి.ఎ.ఎస్ పెండింగ్ బిల్లులు మంజూరుకై మంత్రి లోకేష్‌ని కలిసిన జి.వి.రావు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌ని మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు మంగళవారం విజయవాడలోని, ఉండవిల్లిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా బెస్ట్ అవాలబుల్ స్కూల్స్ స్కీంలో భాగంగా తమ మోడరన్ హైస్కూల్‌లో 400 మంది విద్యార్థుల విద్యా, వసతికి సంబంధించి ప్రభుత్వపరంగా మంజూరు చేయవలసిన సుమారు కోటి రూపాయలు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, వాటిని మంజూరు చేయాలని రావు మంత్రికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అనేకసార్లు ఈ సమస్య గత ప్రభుత్వ దృష్టికి తీసుకునివచ్చిన ఎటువంటి పరిష్కారం రాలేదని లోకేష్ ముందు ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ స్కీంకి సంబందించిన స్కూల్స్ ఉన్నాయని, అలాగే ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉందని రావు, మంత్రి లోకేష్ కి వివరించారు. అనంతరం ఈ విషయంపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి, బి.ఎ.ఎస్.స్కీంకి సంబంధించిన సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులు మంజూరుకు త్వరలోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడరన్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఎ.రమాదేవి పాల్గొన్నారు.

# పీపుల్స్ తహసీల్దార్‌గా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలి

- తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి
- ఇకపై రెవిన్యూ అధికారుల సమావేశంలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తాం
- ప్రాధాన్యతా అంశాల పరిష్కారానికి నిబద్ధత కలిగి ఉండాలి
- కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** ఏదైనా ఒక అర్జీ పరిష్కారం కోసం వేచి ఉండే ధోరణితో కాకుండా, సమయాను కూలంగా ప్రవర్తించే తీరును బట్టి అర్జిదారుడు సంతృప్తి స్థాయి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ దృశ్య మాధ్యమ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రెవిన్యూ అధికారుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఏదైనా సమస్య పరిష్కారం కోసం ఆర్డీవో లు , తహసిల్దార్ లు క్షేత్ర స్థాయిలో ఎంతవరకు స్పందించారో అన్న వాటిపై ఆధారపడి ఉంటుందన్నారు. అర్జీ దారునికి అందుబాటులో ఉండడం, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసే విధానం బట్టే ఉంటుందన్నారు. మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు జిల్లా కలెక్టర్‌కి రావడం పై కలెక్టర్ ప్రశ్నించారు. ఇకపై టూర్ డైరీ సమర్పించే క్రమములో క్షేత్ర స్థాయిలో ఎన్ని పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలన చేసినట్లు నివేదిక లో పొందుపరచాలని పేర్కొన్నారు. ఇకపై రెవిన్యూ అధికారుల సమావేశంలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాల పరిష్కారానికి నిబద్ధత కలిగి పరిష్కార తీరు ఉండాలన్నారు. రికార్డు ఆఫ్ రైట్ కు అనుగుణంగా ఒక రెవిన్యూ అధికారి ఒక అర్జీని తిరస్కారం చేసిన తరువాత తిరిగి అదే అర్జీ వొస్తే పునః పరిశీలన పరిధిలో ఉందో లేదో నిర్ధారణ చేయాలని కలక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. కొంత సమయం వెచ్చించి వారిని సంతృప్తి చెందేలా మాట్లాడి వాస్తవ పరిస్థితిపై అవగాహనా కల్పించాలన్నారు. మండల స్థాయిలో చర్యలు తీసుకోవలసిన వాటికీ అక్కడే స్పందన



ఉంటే ప్రజల్లో వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు వారిని పిలిపించుకుని ఓపికగా వివరాలు తెలుసుకుంటే మనపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. సమస్య తెలుసుకునే ప్రయత్నం మనం చెయ్యగలిగితే తమకి తగిన న్యాయం చేకూరుతుందని అన్న విశ్వాసం పెంచేలా పనితీరు ఉంటే కలక్టర్ వద్దకు, ఇతర ఉన్నతాధికారులకు వొచ్చే అవకాశం లేదన్నారు. దిగువ స్థాయిలో పనిచేసే వారికి వారీ పరిధి మేరకు పనులను చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చెయ్యాలన్నారు. పీపుల్స్ తహసిల్దార్‌లుగా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలనీ పేర్కొన్నారు. పాలసీ పరమైన అర్జీలు మాత్రమే కలెక్టర్ స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు నమ్మకం పెంచేలా రెవిన్యూ అధికారులు తీరును మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతర శాఖల అర్జీలు ప్రభుత్వ ఉత్తర్వులకు, నిర్దిష్ట నియమాలకు కట్టుబడి ఉంటాయి, అదే రెవిన్యూ సంబంధ అంశాలపై వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం భూ సంబంధ అర్జీలు ఉంటాయని పేర్కొన్నారు. .అర్జీలు పరిష్కారం కోసం మనం ఇచ్చే సమాధానం కనిపించే రీతిలో, అర్జీ దారుడు సంతృప్తి చెందేలా ఉండాలన్నారు.

ఇకపై టూర్ డైరీ సమర్పించే క్రమములో క్షేత్ర స్థాయిలో ఎన్ని పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలన చేసినట్లు నివేదిక లో పొందుపరచాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు జిల్లా కలెక్టర్ కి రావడం పై కలెక్టర్ ప్రశ్నించారు. మండల స్థాయిలో చర్యలు తీసుకోవలసిన వాటికీ అక్కడే స్పందన ఉంటే ప్రజల్లో వ్యవస్థ పై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. దిగువ స్థాయిలో పనిచేసే వారికి వారీ పరిధి మేరకు పనులను చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చెయ్యాలన్నారు. పీపుల్స్ తహసిల్దార్ లుగా రెవిన్యూ అధికారి పనితీరు ఉండాలనీ పేర్కొన్నారు. పాలసీ పరమైన అర్జీలు మాత్రమే కలెక్టర్ స్థాయిలో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందన్నారు.
పిజి ఆర్ ఎస్ ద్వారా ఇప్పటి వరకూ 1158 రెవిన్యూ పరంగ 1158 అర్జీలు రాగా, వాటిలో 825 కలక్టరేట్ కు, 152 మండల స్థాయి కి , ముఖ్యమంత్రి కార్యాలయంకి 23, ఉప ముఖ్యమంత్రి ద్వారా 6, ఇతరములు 152 ఉన్నాయన్నారు.

రెవిన్యూ శాఖ పరంగా 42 అంశాలకు సంబంధించి అర్జీలు పరిష్కారం కోసం వొస్తాయని, వాటిలో మొదటి 10 అంశాలకు సంబంధించినవి 999 ఉండగా, మిగిలిన 32 అంశాలకు సంబంధించినవి 159 మాత్రమే ఉన్నాయని తెలిపారు. నాణ్యత తో కూడిన అర్జీలను పరిష్కారం చెయ్యకపోవడం వల్లనే అర్జీలు రీ ఓపెన్ అవుతున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. రెవిన్యూ అధికారుల సమావేశంలో రెవిన్యూ సంబంధ, ప్రజా ఫిర్యాదుల అంశాలపై చర్చించి వాటికీ నిర్ణయాత్మక మైన పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సర్వీస్ కు చెందినవి 321, ఆర్ వో ఆర్ 243 , ఆక్రమణలు 121 , భూసేకరణ 75 , సెక్షన్ 22 (ఏ) 58 ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశాల్లో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, ఆర్డీవోలు ఆర్. కృష్ణనాయక్, రాణిసుస్మిత, కలక్టరేట్ ఏవోఆలీమహమ్మద్, తహసీల్దార్లు, ఇతరరెవిన్యూఅధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం ఉద్యోగిని అదృశ్యం!

- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఒక గ్రామ సచివాలయం ఉద్యోగిని అదృశ్యంపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా ఉద్యోగిని మిస్సింగ్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన సోయం మల్లు దొర కుమార్తె సోయం శ్రీ సౌమ్య (26) గత రెండు రోజులుగా కనిపించడం లేదని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈమేరకు సౌమ్య తల్లి సోయం పార్వతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేవీపట్నం మండలం పూడిపల్లి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సౌమ్య అదృశ్యమైందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి కనిపించడం లేదన్నారు. ఆఫీసుకు వెళ్లిన సౌమ్య తిరిగి ఇంటికి రాలేదని ఆమె తల్లి ఫిర్యాదు చేసారు. ఎవరికైనా సౌమ్య ఆచూకీ తెలిస్తే కార్యాలయానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే శిరీష దేవి



**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి మండలంలోని ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు వెంటనే పరిష్కారానికి అధికారుల సమన్వయంతో పనిచేసి పరిష్కరిస్తామని అన్నారు. ఈ మేరకు చింతూరులో బుధవారం యండిఒ కార్యాలయ ంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. సమస్యల వినతి పత్రాలను ఆన్‌లైన్ చేశారు. ఏ మండలానికి సంబంధించిన వినతి పత్రాలకు వెంటనే సంబధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. సమస్యలు వెంటనే పరిష్క రించాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 4 మండలాల నాయకులు, యండిఒ, తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్‌ను అవమానిస్తే ఉపేక్షించేది లేదు

- దళిత బి.సి.సంఘాల నాయకులు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దళిత యువకుడు వాలంటీర్ దుర్గాప్రసాద్ హత్యకు మూలకారకుడు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అని అతనిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసినప్పటికీ కూడా వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్య ప్రకాష్ ప్రెస్‌మీట్‌లు పెట్టి నిందితునికి అనుకూలంగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, హత్య కాబడినది ఒక దళితుడని తెలిసి కూడా నిందితుడిని వెనకేసుకురావడం దళిత ద్రోహం అని దళిత బి. సి. సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రామచంద్రపురం నియోజక వర్గంలో దళితులను అవమానించిన నాయకుడితో రాజకీయంగా లబ్ధి పొందడానికి చేతులు కలపడం దళిత ద్రోహం కాదా అని, మీరు ప్రజలకు ఏమి చేశారని వారు సూర్య ప్రకాష్‌ను ప్రశ్నించారు. కార్మికశాఖ మంత్రి సుభాష్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, మంత్రి ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అటు ప్రభుత్వ పరంగాను మరియు తన సొంత ఖర్చులతో వస్తు, ధన సహాయం చేస్తున్నారని, అటువంటి నాయకుడిని విమర్శించే హక్కు మీకు లేదని, ఇప్పటికైనా మీ విధానం మార్చుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో దళిత బీసీ సంఘాలు తగిన గుణపాఠం చెబుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంఘం నాయకుడు కాటే సుబ్రహ్మణ్యం, దొంగ శ్రీధర్, టేకుమూడి సత్యనారాయణ, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఊట్లలో ఉచిత వైద్య శిబిరం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ట్రస్ట్ అండ్ జిఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్. గోరంట్ల రవి రామ్ కిరణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఊట్ల, రామన్నపాలెం గ్రామాల్లో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు కందుల సాయిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి ఊట్ల రామన్నపాలెం గ్రామప్రజలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి కంగల అబ్బాయిదొర, ఊట్ల సర్పంచ్ లక్ష్మి, తెలుగు యువత అధికారప్రతినిధి సాగర వీర వెంకట చిన్నాలు దొర పాల్గొన్నారు.

## బయోమెథనేషన్ ప్లాంట్ ఏర్పాటుకు నేడు శ్రీకారం

- శంకుస్థాపన చేయనున్న కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు, కమిషనర్ భావన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తడి చెత్త నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే బయోమెథనేషన్ ప్లాంట్‌ను కాకినాడ నగరంలోని దుమ్ముల పేటలో ఏర్పాటు చేయనున్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ నిర్మాణ పనులకు ఈనెల 24వ తేదీ గురువారం సాయంత్రం ఐదుగంటలకు దుమ్ములపేటలో రైల్వే ట్రాక్ వద్ద గల రుచి ఆయిల్ కంపెనీ సమీపంలో శంకుస్థాపన చేయనున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ హాజరు కానున్నారు.

## గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేస్తున్నందుకు కృతజ్ఞతలు




**అల్లవరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఎన్ఆర్‌జిఎస్ గ్రామసభలు ద్వారా రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలను అన్ని విధాలుగా అభిరుద్ధి పరుస్తున్నందుకు, అమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాస్ తెలిపారు.

## కన్నుల పండువగా ర్యాలీలో మహాపడి, కలశపూజ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలీ గ్రామంలో బుధవారం 54 కలశాలతో మహాపడి పూజను అయ్యప్ప స్వాములు కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వరనగర్‌లోని పడాల సంతోష్ స్వామి నిలయము నందు సుమారు 800 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని 54 కలశాలతో మహపడి పూజ నిర్వహించారు. గురుస్వాములు కన్నబాబు, ఎస్.వి.గురు స్వామి ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి మాలదారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కలశపూజ, మహా పడిపూజ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జెనసేన ఇంచార్జి బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

40 రోజులపాటు నిష్టతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించే స్వామి అయ్యప్పమాలతో స్వాములు నిర్వహించిన ఈ మహా పడిపూజ, కలశ పూజా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.
ఆదిత్య డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మోల్ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు నూతన అంశాలను తెలుసుకోవాలని, పరిశోధన రంగంలో ఉత్తమ స్థితిని పొందాలని అన్నారు. ఈ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ రసాయన శాస్త్ర ఉపన్యాసకులు ఈవీఎస్ సుబ్రహ్మణ్యం ప్రోటాన్ ఐస్కాంత అనునాదం అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. ప్రయోగశాలలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆర్టికల్ ప్రిపరేషన్, ప్రాజెక్టు ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, కెమిస్ట్రీ విభాగాధిపతి కె. సురేష్ కుమార్ , అధ్యాపకులు వి సోమేశ్వరరావు, కె.నాగు, కె.వీరబాబు , బి.దివ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమద్వాహనంపై కొలువుదీరిన కోనేటి రాయుడు

- భక్తజనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం







**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** చందన స్వరూపుడు, శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు కోదండరాముని అలంకరణతో హనుమద్వాహనంపై కొలువుదీరి ఆలయ పురవీధుల్లో విహరించి భక్తులకు స్వామివారు అభయ ప్రదానం చేశారు. పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, విశేషార్చన, పారత్మికోపనిశత్ పూర్వక అష్టోత్తర కలశాభిషేకం, లక్ష తులసి పూజ, ప్రధాన హెూమములు, నీరాజన మంత్రపుష్పములు, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమములు, నవగ్రహ హెూమములు, లక్ష్మి వేంకటేశ్వర మూలమంత్ర పూర్వక వేంకటేశ్వర హవనము, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి కోదండరామ అలంకరణతో హనుమద్వాహన సేవ మొదలగు కార్యక్రమములు అత్యంత వైభవంగా జరిగాయి. మిరుమిట్లు గొలిపే విద్యుత్ అలంకరణలో సన్నాయి మేళతాళాల నడుమ ఆలయ వీధుల్లో శ్రీనివాసుడు విహరించడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. స్వామివారికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించి పులకించారు.శ్రీవారికి 108 వెండి గిన్నెలు సమర్పణ..కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి ధనుర్మాసంలో పూజలకు వినియోగించేందుకు రూ.10 లక్షల విలువ గల 108 వెండి గిన్నెలను బుధవారం గత పాలకమండలి సభ్యులు చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు అందజేశారు. వీటికి అర్చకులు సంప్రోక్షణ నిర్వహించి పూజలు జరిపి స్వామివారి సన్నిధిలో ఉంచారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ కుడార్రై ఉత్సవంలో భక్తులకు పాయసం అందించేందుకు వీటిని వినియోగిస్తారు. వీటిని జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో డిప్యూటీ కమిషనర్ చక్రధర్‌రావుకు అందజేశారు. తొలుతగా వీటిని పాలక మండల సభ్యులు ఊరేగింపుగా తీసుకొచ్చారు.
అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు...కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా రాజమండ్రి కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నాట్యం ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు కళాకారులకు మేమంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు.

## భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే గ్రామ సభ- తహశీల్దార్ వెంకటలక్ష్మీ




పెద్దాపురం, రూరల్ మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో ఈ నెల 22 నుంచి నవంబర్ 21వ తేది వరకు నిర్వహించే గ్రామ రెవెన్యూ సభలలో భాగంగా బుధవారం మండలంలోని గోరింట గ్రామంలో పెద రామాలయం వద్ద రెవెన్యూ సదస్సు గ్రామ సర్పంచ్ పచ్చిపాల నేరీ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ రీ సర్వే ప్రాజెక్ట్‌లో భాగంగా సర్వే పూర్తి అయిన గ్రామాలలో వివిధ భూ సమస్యలపై గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ గ్రామ సభలకు రైతులు పాల్గొని అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పచ్చిపాల దొరబాబు (మాజీ సొసైటి డైరెక్టర్), పచ్చిపాల రాజా, పచ్చిపాల యేసుబాబు, అడబాట సత్యనారాయణ, విలేజ్ సర్వేయర్ అంజలి, మండల సర్వేయర్ సామోరు, వీఆర్వో ఖండవిల్లి బాబూరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రామసభలో 10 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ కార్యాలయం తెలిపింది.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం, 24 అక్టోబర్ 2024


## పి.అమరనాథ రెడ్డికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.అమరనాథ రెడ్డి సిద్ధాంత వ్యాసం "స్లైడింగ్ విండో బేస్డ్ హై యుటిలిటీ ఐటమ్-సెట్స్ మైనింగ్ ఫ్రం ద డేటా స్ట్రీమ్ యూజింగ్ ఎక్స్‌టెండెడ్ గ్లోబల్ యుటిలిటీ ఐటమ్-సెట్స్ ట్రీ"జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. పి.అమరనాథ రెడ్డి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఐక్యూఏసి డైరెక్టర్ ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## అందరినీ అలరించే చిత్రం "క"




కాకినాడ, మేజర్ న్యూస్ : "క" అనే సినిమా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని వర్ధమాన నటుడు కిరణ్ అబ్బవరం అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకినాడ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "క" అనే సినిమా వినోదభరితంగా ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆహ్లాదపరుస్తుందన్నారు.

"క" అనే టైటిల్‌కు అర్ధం చివరిలో తెలుస్తుందన్నారు. అన్ని భాషలలో వస్తుందని తెలుగులో మాత్రం తాను డబ్బింగ్ చెప్పానన్నారు. ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందన్నారు. కె.ఎ. ప్రొడక్షన్స్‌లో వచ్చే ఈ సినిమాకు రచయిత, దర్శకుడు సుజిత్ & సందీప్, నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీలు తీసుకున్నారు.

# మేరు నగధీరుడు కామ్రేడ్ వంక సత్యనారాయణ

**- 25వ తేదీన 6వ వర్ధంతి సందర్భంగా**
**ఆయన సేవలు గుర్తు చేసుకున్న అభిమానులు**




పెరవలి,మేజర్‌న్యూస్ :ఆయన సామాన్యుడు..ప్రజాక్షేత్రంలో అసమాన్యుడు,నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడిన అనన్య సామాన్యుడు.సత్యమేవ జయతే అని చాటిన మహోన్నతుడు, స్వాతంత్రోద్యమ సమరంలో అగ్నిపుష్పమై విరబూసిన వాడు, సమసమాజ స్థాపన కోసం ఉద్యమ బావుటా ఎత్తిన పోరాటయోధుడు, రాజకీయ యువనికపై నిష్కలంకుడై మెలిగిన వాడు, ప్రజాప్రస్థానంలో నిస్వార్ధంతో మెలిగిన మేరునగధీరుడు. స్వాతంత్ర పోరాటంలో జైలుకెళ్లిన.. ప్రజల మధ్య ఉన్న ..ఆయనది ఒకటే ఆశయం. ఉద్యమకారుడిగా ఉన్న శాసనసభ్యుడిగా ఎదిగిన ఆయనది ఒకటే ఆదర్శం. సమసమాజ సత్యాన్ని ప్రజలకు చేరువ చేయాలన్న సదాశయం. తోమ్మిదిన్నర దశాబ్దాల అలుపెరుగని ప్రయాణం చేసిన ప్రజల మనిషి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ వంక సత్యనారాయణ 6 వ వర్ధంతి అక్టోబర్ 25వ తేదీ సందర్భంగా అభిమానులు అందరూ ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. పుట్టింది మిలిటరీ మాధవరం అయినా పెరిగింది మాత్రం పేకేరులో కావడం విశేషం నియోజకవర్గాల పునర్విభజనకు ముందు పెనుగొండ శాసనసభ్యుడిగా మూడుసార్లు గెలిచి ఎన్నో శాశ్వతమైన అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శప్రాయుడిగా నిలిచారు. నిజాన్ని నేర్పారంగా మాట్లాడే మనిషిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందటమే కాకుండా అటు అధికారపాక్షం తప్పులను ఎత్తిచూపుతూ తట్టి లేపుతూ ప్రదాక్షేమం వైపు నడిపించేవారు దిశా నిర్దేశం చూపేవారు ఆయన అంటే ఆ వంక అధికారపక్షం ఈ వంక ప్రతిపక్షం ఒళ్ళు దగ్గర పెట్టుకోవాల్సిందే అంటూ అప్పటి రాజకీయ విశ్లేషకులు స్పష్టంగా చెప్పేవారు అంటే వంకా సత్యనారాయణ నైజం ఏమిటో ఇట్టే అవగతం అవుతుంది. ఆయన మాటల్లో చెప్పాలంటే కమ్యూనిస్టు పార్టీలు నిజానికి సామాన్య ప్రజల కోసమే పుట్టాయి అనేవారు. ప్రజల సమస్యలే అజెండాగా పార్టీ నిర్మాణం పనితీరు ఉంటుందని ఏ విప్లవమైనా ఏ మార్పు జరిగినా ప్రజల భాగస్వామ్యం ప్రజల చైతన్యం తోటే జరుగుతుంది అనే వారు. బాల్యంలో తల్లి అనారోగ్యం పాలవగా ఎల్లమ్మ అనే దళిత యువతి నాకు పాలిచ్చి సాకింది అందువల్లే నేను బతకగలిగాను అని తరచూ మా అమ్మే స్వయంగా చెబుతుండేది అని వంకాసత్యం సగర్వంగా తెలిపేవారు. ఆయన బాల్యమంతా వీధి అరుగులపై చదువుకుంటూ పేకేరు, ఓగిడి, పెనుగొండ, గ్రామాల్లో జరిగింది. 12 ఏళ్ల ప్రయాణంలో 1936లో స్వాతంత్రోద్యమం వైపు ఆకర్షితులై ఆంగ్లేయలకు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో జైలుకు కూడా వెళ్ళవలసి వచ్చింది.1941-42 సంవత్సర నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ తన భార్య వంక నాగమణిని కూడా కమ్యూనిస్ట్ పార్టీ కార్యకలాపాలలో పాలు పంచుకునేలా చేసి ఇరువురు కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 1955 ఎన్నికల్లో పెనుగొండ అసెంబ్లీ స్థానం నుండి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసిన వంకసత్యనారాయణ తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి జవ్వాది లక్ష్మయ్య నాయుడును ఎన్నికల చందా అడగటం దానికి లక్ష్మయ్యనాయుడు ఎంతో ఉదార స్వభావంతో అప్పట్లో రూ 1,116 లు చందా ఇవ్వటం ప్రజలు ఇప్పటికీ గుర్తు తెచ్చుకుంటూ ఉంటారు. పెనుగొండ నియోజకవర్గం నుండి మొత్తం 9 సార్లు శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా గెలిచి అసెంబ్లీలో ప్రజావాణిని గట్టిగా వినిపించడం ద్వారా అసెంబ్లీ టైగర్‌గా పేరుపొందిన విషయాన్ని అభిమానుల గుండెల్లో పదిలంగా ఉంటుంది అనటంలో సందేహం లేదు. తండ్రి పేరును నిలబెడుతూ వంకా సత్యనారాయణ చిన్న కుమారుడైన వంక రవీంద్రనాథ్ దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామికవేత్త గా పేరు తెచ్చుకుంటూ ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్, ఆర్కే హెయిర్ ప్రొడక్ట్స్, రవళి స్పిన్నర్స్, ఎస్ విఆర్ స్పిన్నర్స్, వంటి అనేక సంస్థలు నెలకొల్పి వేలాదిమంది మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా హెయిర్ ప్రొడక్ట్స్ ద్వారా ఐదు ఖండాల్లోని 20 దేశాలకు తలనీలాలు ఎగుమతి చేస్తూ వందలాది కోట్ల రూపాయల టర్నోవర్ సాగిస్తూ దేశానికి విదేశీ మార్గద్రవ్యం అందించే విషయంలో కీలకపాత్ర పోషిస్తూ ఉత్తమ ఎగుమతి దారుణంగా రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎన్నో అవార్డులు అందుకుంటూ తండ్రికి తగ్గ వారసుడిగా పేరు తెచ్చుకోవడమే కాకుండా శాసన మండలీ సభ్యుడిగా ప్రజా సేవలో నిమగ్నమై ఉంటూ కామ్రేడ్ వంక సత్యనారాయణ ఆశయాలను చిరస్థాయిగా స్థానికులు గుండెల్లో నిలిచేటట్లు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

## సిపిఎం సీనియర్ నేత సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు

**- జిల్లా కార్యదర్శి రామారావు**



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : సిపిఎం సీనియర్ నేత, సిఐటియు జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ(54) గుండె పోటుతో హఠాన్మరణం చెందారు.సిపిఎం జిల్లా కార్యదర్శి లోతా రామారావు, సిపిఎం,సిఐటియు మండల నాయకులు పి రామరాజు, టి శ్రీను,కె వెంకటలక్ష్మి,కె జగన్నాథం,కె సూరిబాబులు బుధవారం సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పూనెం సత్యనారాయణ అనేక ఏళ్లుగా సిపిఎం సీనియర్ నేతగా విలీన మండలాల్లో విశేష సేవలు అందించారని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తిని పార్టీ కోల్పోయిందని,ఆయన మరణం పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జిఓ-3 పునరుద్ధరించాలని ముఖ్యమంత్రికి వినతి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఆదివాసీలకు జిఓ-3 పునరుద్ధరించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం నాయకులు కంగల శ్రీనివాసు డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భారత రాజ్యాంగంలో పొందుపరచిన 5వ షెడ్యూల్డ్ భూభాగమైన ఏజెన్సీ ఆదివాసీ ప్రాంతాల్లో వందకు వందశాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు కేవలం స్థానిక ఆదివాసీలతో మాత్రమే భర్తీ చేయాలని జిఓ 275 (జి.వో.-3) ఇచ్చారని తెలిపారు. దీనివల్ల ఆదివాసీలు నక్సలిజం వైపు గాని, చెడు వ్యసనాలకుగాని లోను కాకుండా చదువులు బాట పట్టి అనేకమంది ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపుతున్న తరుణంలో 2020 లో జిఓ.3 ను సుప్రీమ్ కోర్టు కొట్టివేసిందని, దీనివల్ల చదువుకున్న ఆదివాసీ పిల్లలు అందరూ రోడ్డుమీద పడ్డారని, వారి జీవితాలు చీకటిమయం అయ్యాయని పేర్కొన్నారు. 2020 నుండి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా రాని పరిస్థితి నెలకొందని, చదువుకున్న యువతకు ఎటువంటి ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక, తినడానికి తిండి దొరక్క అనేకమంది ఉగ్రవాదులుగా, నక్సలైట్లుగా, దొంగలుగా మారే ప్రమాదం ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎలక్షన్లలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకు బహిరంగ సభలో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జిఓ.3 ను మరలా పునరుద్ధరిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం జిఓ-3 ఇస్తామని హామీ ఇవ్వడంతో 7 ఎస్టీ అసెంబ్లీ స్థానాలకు 5 అసెంబ్లీ స్థానాలను నెగ్గించుకోవడం జరిగిందన్నారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీఓ-3 ను పునరుద్ధరించి చట్టం చేసి ఆదివాసీలు నక్సలిజం, చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలని, ఇచ్చిన మాటను నిలుపుకోవాలని ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం నాయకులు కంగల శ్రీనివాసు, పోడియం పండు దొర, మట్ల కృష్ణారెడ్డి, చవలం శుభకృష్ణ, మడకం ప్రసాద్,పండ పవన్,కారం రామన్న దొర, కె.సన్యాసి రెడ్డి, కె.రమణ రెడ్డి మరియు ఆదివాసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## కట్టమూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**- పాల్గొన్న వ్యవసాయాధికారులు**




పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎపిఎంఐపి పిడి ఎన్.వరప్రసాద్, పెద్దాపురం డిటిఎ ఎఫ్‌టిసి (బిబిఎస్‌సి హరి) పాల్గొని మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులపైఅవగాహన కల్పించారు. బి.బి.ఎస్.సి.హరి తెలుపుతూ భాస్వరం, ఎరువుల వాడకం, ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే కషాయాల ప్రాముఖ్యత తెలియజేశారు. ఎపిఎంఐపి వరప్రసాద్ ఉద్యానవన పంటలకు స్ప్రింక్లర్‌లసబ్సిడిపై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ ప్రసాద్, స్రవంతి, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, రైతులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం



కొవ్వూరు, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం చెయ్యడం జరిగిందని, అందుకు అనుగుణంగా సొమ్మును 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేడు నేరుగా జమ చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొవ్వూరు మండలం ధర్మవరం రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో అక్టోబరు 21 , 22 తేదీల్లో ఇద్దరూ రైతుల నుంచి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యాన్ని సేకరణ చెయ్యడం జరిగిందని తెలిపారు. దాని నిమిత్తం రైతు పోలిశెట్టి శేషయ్య నుంచి "గ్రేడ్ - ఏ రకం" అక్టోబరు 21 న 60 మెట్రిక్ టన్నులు , అక్టోబర్ 22 న 32.4 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 22 వ తేదీన పిన్నేటి రమేష్ నుంచి 37.2 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు పేర్కొన్నారు. ఇందు నిమిత్తం పి. శేషయ్య కు రూ.2,14,368 /- , పి.రమేష్ కు రూ.85,560/- లు బుధవారం సేకరణ కు సంబంధించిన సొమ్ము మొత్తాన్ని జమ చేయడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ కు సంబంధించిన సొమ్ము 48 ల్లోగా జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో రైతు పి.శేషయ్య నుంచి మంగళవారం కొనుగోలు చేసిన 32.5 మెట్రిక్ టన్నుల ధాన్యం సొమ్ము 24 గంటల్లో జమ కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత,అధికారులు పాల్గొన్నారు.

## అలరించిన కె.సాయి శ్రీనిజ సాంస్కృతిక కార్యక్రమం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా రాజమండ్రి వెంకట్రాయ నాట్య బృందం వారిచే గురువు సప్ప యశోద కృష్ణ ఆధ్వర్యంలో కే.సాయి శ్రీనిజ ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అందరిని అలరించి౦ది. ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు కళాకారులకు మేమంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు.

# అక్రమ కట్టడాలను సీజ్ చేయాలి

**- పౌరసంక్షేమ సంఘం**

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరంలో అడ్డు అదుపు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాల నిర్మాణాలు యధేచ్చగా జరుగుతున్నాయని వీటిపై ఎటువంటి దర్యాప్తు చర్యలు లేవని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. నగర పాలక సంస్థ నిర్లక్ష్యం వలన సిటీ ప్లానింగ్ విభాగం రాజకీయ మాఫియా అదుపాజ్ఞలో నడుస్తున్నదన్నారు. ప్రత్యేక అధికారి సమీక్షలు లేకపోవడం నిర్మాణ కట్టడాలు అనుమతించిన మేరకు వున్నది లేనిదీ పరిశీలించే ప్రక్రియ జరగడం లేదన్నారు. 2016 నుండి స్మార్ట్ సిటీ కంపెనీగా కార్పోరేషన్ మారిపోవడం వలన ఎసిబి, విజిలెన్స్ వంటి ఉన్నత స్థాయి దర్యాప్తు జరగడం లేదన్నారు. ఫలితంగా ఇంజనీరింగ్ పనుల నిర్వహణలో నూ సిటీ ప్లానింగ్ నిర్వహణలోనూ అవినీతి భూతం సునామీ తరహాలో తిష్ట వేసిందన్నారు. మున్సిపల్ స్థలాలు, కుళాయి చెరువు, సంత చెరువు పార్కు స్థలాలు, అరట్లకట్ట ఆస్తులు ఆక్రమణలకు గురైన వాటిపై ఎటువంటి చర్యలు లేవన్నారు. అక్రమ కట్టడాల నిర్మాణాలు జరుగుతున్న భవనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు తావిస్తున్న బాధ్యులను సస్పెండ్ చేయాలన్నారు. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడిన ఘటనలు తప్ప అక్రమ కట్టడాల నిర్మాణాలను అనుమతులకు మించిన ఫ్లోర్ల నిర్మాణాలను నియంత్రణ చేసే బాధ్యతలు అమలు కావడం లేదన్నారు. మాఫియా సామ్రాజ్యం కారణంగా సిటీ ప్లానింగ్ విభాగం తోలుబొమ్మ చందంగా తయారయ్యిందన్నారు. కోట్ల రూపాయల్లో అక్రమార్కుల చేతులు మారుతున్న దందా ఎక్కువ య్యిందన్నారు. సామాన్యుడు మధ్యతరగతి ప్రజలు గృహనిర్మాణం చేసుకోవాలంటే రాజకీయ దళారుల పాత్ర లేకుండా పనులు చేపట్టలేని దురవస్థలో కార్పోరేషన్ అవినీతి సామ్రాజ్యం పెట్రేగుతున్న తీరు నియత్రణ కావాలంటే గత ఏడాదిగా అనుమతించిన ప్లాన్ జాబితా ప్రకారం ఉన్నతాధికారులు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలను తనిఖీలు చేస్తే జరుగు తున్న భాగోతం బహిర్గతం కాగలదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా క్రింది స్థాయిలో జరుగుతున్న అవినీతి అక్రమాల తంతు ఏమాత్రం మారలేదన్నారు. రెండేళ్లుగా కార్పొరేషన్‌లో విభాగాల వారీగా సమీక్షలు లేకపోవడం వలన వ్యాపార తరహాలో ఉద్యోగుల విధులు బాధ్యతారాహిత్యంగా మారిందన్నారు. కార్పొరేషన్‌లో గౌరవ వేతనంతో పనిచేస్తున్న కొందరు రిటైర్డు ఉద్యోగులు వారితో బాటుగా ప్రయివేటు జీతాలతో పనిచేస్తున్న సిబ్బందితో అవినీతి సామ్రాజ్యం జీ హుజూర్ అన్నట్టుగా తయారయ్యిందన్నారు. ఈ తీరు మార్చాలని, ప్రభుత్వం బాధ్యత వహించాలని, లేకుంటే అక్రమ కట్టడాల ఫ్లెక్సీలతో పబ్లిక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని రమణరాజు పేర్కొన్నారు.

## నేనున్నానని ప్రజలకు భరోసానిస్తున్న
## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**- అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న నలుగురికి రూ. 20 లక్షల ఆర్థికసాయం విడుదలకు చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్**
**- నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు తానెప్పుడూ సేవకుడినేనని నిరూపిస్తున్న మంత్రి కందుల దుర్గేష్**
**- సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని, కష్టకాలంలో ఆదుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**
**- మంత్రి కందుల దుర్గేష్ చూపుతున్న చొరవపై హర్షం వ్యక్తం చేస్తున్న నిడదవోలు నియోజకవర్గ ప్రజలు**



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే తన అభిమతమని, నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు తానెప్పుడూ సేవకుడినేనని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మరోసారి నిరూపించారు. ఆపత్కాలంలో ఖరీదైన వైద్యం చేయించుకునే స్థోమత లేక అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)కి దరఖాస్తు చేసుకున్న నిడదవోలు నియోజకవర్గానికి చెందిన నలుగురు వ్యక్తులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయించి మంత్రి దుర్గేష్ మానవత్వం చాటుకున్నారు. పేదరికంతో బాధపడుతూ తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తితే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని భావించిన మంత్రి దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన వైద్యానికయ్యే ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా విడుదల చేయించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి సాయం చేయడంలో మంత్రి కందుల దుర్గేష్ చూపుతున్న చొరవపై హర్షం వ్యక్తమవుతోంది. కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ ఔదార్యానికి ఈ సందర్భంగా ఆర్థిక సాయం పొందిన వారంతా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్య సమస్యలతో చితికిపోయిన తమకు కూటమి ప్రభుత్వం చికిత్స నిమిత్తం ఆర్థిక చేయూతనివ్వడం తమలో ధైర్యాన్ని నింపిందన్నారు. సాయం పొందిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెండ్యాల గ్రామానికి చెందిన విప్పర్తి శ్రీను, తాడిమల్ల గ్రామానికి చెందిన సింగులూరి విజయలక్ష్మీ, పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన గంటా నాగ వెంకట సుబ్రహ్మణ్యం, కానూరు గ్రామానికి చెందిన వీరమల్లు రాంబాబు ఉన్నారు. ఆపదలో ఆదుకునే నిజమైన నాయకుడు తమ ఎమ్మెల్యే, మంత్రి కందుల దుర్గేష్ అని వారు కొనియాడారు.

# ప్రభుత్వ ఇసుక విధానంతో కార్మికులకు నష్టం

**- వరద ప్రభావిత రైతులకు రూ. 25వేలు నష్టపరిహారం ఇవ్వాలి**
**- విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తున్నాం - పిఠాపురం సిపిఎం నాయకులు**




పిఠాపురం, మేజర్ న్యూస్ : నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఎం నాయకులు విమర్శించారు. పిఠాపురం స్థానిక లైన్స్ క్లబ్ వద్ద సిపిఎం పార్టీ మండల రెండవ మహాసభ నాయకులు కోనేటి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం. రాజశేఖర్, డి. ఎస్ బాబ్జి, కరణం ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల కాలంలో ఏలేరు నీటి ప్రవాహానికి గండ్లు పడి కాలువ ముంపుతో నష్టపోయిన రైతులకు కేవలం రూ. 10000/- మాత్రమే అందించారని, అది కూడా కొద్దిమంది రైతులకే చేరిందన్నారు. ఇది రైతులకు ఏమాత్రం సరిపోదని, వరద ప్రభావిత రైతులకు ఎకరానికి రూ. 25000/- నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులకు వస్తే ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పడం జరిగిందని, కానీ అది ఎక్కడా సరైన రీతిలో అమలు కావడం లేదన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమంటూ హామీ ఇచ్చిన మీరు... ఈ మధ్య విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు తీసుకువచ్చి ప్రజలపై రూ. 814/- కోట్ల రూపాయలు భారం మోపడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని కూడా రద్దు చేయాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా కుంచే చిన్న, కమిటీ సభ్యులుగా కోనేటి రాజు, కే. మణి, కె. నాగేశ్వరరావు, మణికంఠ, డి. తులసి, జి. వీరబాబు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.నాగేశ్వరరావు, కె.విశ్వనాథం, సూర్యనారాయణ, నందీశ్వర రావు, సీరం దాసు రాజేష్, ఎస్. శ్రీను, గార. అప్పారావు, గోవిందాచారి, స్టాలిన్, సూర్యచక్రం, డి. గోపాలకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ డిఇగా సువర్ణరాజు బాధ్యతల స్వీకరణ



పెద్దాపురం, రూరల్ మేజర్ న్యూస్ : పెద్దాపురం హౌసింగ్ డిఇగా బి.సువర్ణ రాజు విధులలో చేరారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా పోలవరం నుండి పెద్దాపురం హౌసింగ్ డిఇగా రావడం జరిగింది. ఈయనహౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తాను మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులలో చేరిన డిఇ సువర్ణరాజును పెద్దాపురం హౌసింగ్ ఏఇలు అత్తిలి ప్రసాద్, ఒగ్గు శ్రీనివాసరావు, ఐ.వి.సురేష్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణ్, దుర్గా శ్రీరాములు, ఈశ్వరుడు, తదితరులు ఈయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

## రైతులకు అజొల్లా పెంపకంపై అవగాహన



పెద్దాపురం, రూరల్ మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, గొరింట గ్రామంలో తాళ్ళమ్మ గుడి వద్ద రైతులకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విధ్యాలయం కళాశాలకు చెందిన విద్యార్థులు ఆర్.ఏ.ఈ.ఇ.పి. ప్రోగ్రామ్‌లో భాగంగా అజొల్లా పెంపకం మరియు వాటి ఉపయోగాల గురించి రైతులకు తెలియజేశారు. అలాగే గ్రామంలో పండే పంటల గురించి రైతులు చేపడుతున్న సాగు విధానంలో మెళకువలును రైతులకు నేర్పించడంతో పాటు రైతుల నుంచి అనుభవ పాఠాలు నేర్చుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు కె.అనూష, ఎస్‌కె.హఫీజు తున్నిసా, కె.హర్షనందిని, ఎ.లీలా నాగజ్యోతి, వైష్ణవి, రైతులు కర్రి సత్యనారాయణ, కర్రి రాజుబాబు, కర్రి భాస్కరరావు, కోన వెంకటరమణ, కర్రి పరశురామ్, జాజిమొగ్గల కృష్ణ, కర్రి వీరభద్రరావు, ఉండ్రు వెంకటేశ్వరరావు, ఇంటి వీరప్రభ, కోన రాంబాబు, రామజోగి, కర్రి బుల్లి గంగ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
గురువారం,
24 అక్టోబర్ 2024


## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శాంతి భద్రతలపై సిఐ సత్యనారాయణ సమీక్ష




కాకినాడ, మేజర్ న్యూస్ : త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పై మహిళా పోలీసు సిబ్బందితో సిఐ కె.వి.ఎస్. సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. బుధవారం సినిమా రోడ్డులో స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమీక్షకు పలువురు మహిళా పోలీసు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే దీపావళి పండుగా దృష్ట్యా అక్రమ బాణా సంచా నిల్వలు ఉంటే తక్షణం సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గంజాయి అమ్మకాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ఉంటే సమాచారం ఇవ్వాలని చెప్పారు. బహుళ అంతస్తుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. ప్రతి వారం ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి నగర్, రాగంపేట, పల్లంరాజు నగర్, సూర్యనారాయణపురం తదితర ప్రాంతాలకు చెందిన మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ.జయకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఇ.జయ సిద్ధాంత వ్యాసం "డిటెక్షన్ ఆఫ్ మూవింగ్ టార్గెట్స్ ఎమాంగ్ క్లట్టర్ యూజింగ్ ఖీ=ఖీ, పజ్జీ అండ్ హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ మెథడ్స్ బేస్డ్ ఆన్ ూూ= టెక్నిక్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఇ.జయ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ. బి.టి.కృష్ణ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# జన్మదినం పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం

కాకినాడ, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ సంకల్ప్ చార్టర్ ప్రెసిడెంట్ సామా రాజేశ్వరి భర్త సామా రమేష్ జన్మదినం పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం అని రెడ్ క్రాస్ చైర్మన్ డ్రై.డి. రామారావు, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్‌కుమార్ పేర్కొన్నారు.

కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్.రోడ్‌లో గల డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ లాబ్‌లో లయన్స్ క్లబ్ సంకల్ప్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సామా రాజేశ్వరి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జోన్లోగల లయన్స్ క్లబ్ సంకల్ప్. లయన్స్ క్లబ్ శ్రేయస్, లయన్స్ క్లబ్ సహస్ర, లయన్స్ క్లబ్ గొల్లపాలెం సౌజన్యంలో మెగా రక్త దాన శిబినం నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సంకల్ప్ ప్రెసిడెంట్ సమయమంత్రి లక్ష్మీ లవణ్య అద్యక్షత వహించగా రైడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు ముఖ్యఅతిధిగాను, లయన్స్ క్లబ్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ విశిష్ట అతిధిగాను, ఫాస్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గవర్నర్-2 చిట్నీడి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పున్నమరాజు రాజీ గౌరవ అతిధిగా పాల్గొన్నారు. మెగా రక్తదాన శిభిరాన్ని అతిధులు ప్రారంబించారు. కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ జోన్ పరిధిలో గల 5 క్లబ్ సభ్యులు స్వచ్ఛంద రక్తదానం చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు వై.డి. రామారావు, ఈశ్వర్కుమార్, సూర్యరావు, ముంజులూరి విశ్వేశ్వరరావు,




చిట్నీడి శ్రీనివాస్, రమణమూర్తిలను లయన్స్ క్లబ్ సంకల్ప్ సభ్యులు జోన్ చైర్మన్ సామా రాజేశ్వరి కండువాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వై.డి.రామారావు మాట్లాడుతూ జోన్ చైర్మన్ సామా రాజేశ్వరి ఆమె భర్త సామా రమేష్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ డిస్ట్రిక్ట్ లో 500 బ్లడ్ యూనిట్స్ సేకరించామన్నారు. రీజన్ చైర్మన్ పున్నమరాజు రాజీ మాట్లాడుతూ జోన్ లోగల అన్ని క్లబ్లు పాల్గొని రక్తదానం చేయడం శుభపరిణామం అన్నారు. జోన్ చైర్మన్ సామా



రాజేశ్వరి మాట్లాడుతూ మెగా రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సామా రమేష్ రక్తదానం చేసిన వారికి అతిధులకు కిట్లను బహుకరించారు.

ఈకార్యక్రమంలో ఎల్.సి.ఎఫ్. కో-ఆర్డినేటర్ మెట్టా రాధా, లయన్స్ క్లబ్ శ్రేయస్ ప్రెసిడెంట్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, లయన్స్ క్లబ్ సంకల్ప్ ప్రెసి డెంట్ సమయమంత్రి లక్ష్మీలవణ్య, సెక్రటరి డా. సువర్చుల, ట్రెజరర్ మాలతి, మమత గుప్త, అపరంజిత, స్వాతి. సుజాత, శ్రీదేవి లక్ష్మీ నాగేంద్ర, పెద్ద సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కిట్స్ కాలేజిలో ఓటు హక్కుపై అవగాహన

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కాలేజి నందు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ అధ్యక్షతన ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ తెలుపుతూ స్పెషల్ క్యాంపెయినింగ్‌లో భాగంగా 17, 18, 19 వయసు గల యువ ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి ఆర్.లక్ష్మీ కుమారి, సిబ్బంది. బి.భవాని ప్రసాద్, కిట్స్ కాలేజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అజోల్లా పెంపకంపై అవగాహన

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, గొరింట గ్రామంలో తాళ్ళమ్మ గుడి వద్ద రైతులకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విధ్యాలయం కళాశాలకు చెందిన విద్యార్థులు ఆర్.ఏ.ఈ.ఇ.పి. ప్రోగ్రామ్‌లో భాగంగా అజోల్లా పెంపకం మరియు వాటి ఉపయోగాల గురించి రైతులకు తెలియజేశారు. అలాగే గ్రామంలో పండే పంటల గురించి రైతులు చేపడుతున్న సాగు విధానంలో మెళకువలును రైతులకు నేర్పించడంతో పాటు రైతుల నుంచి అనుభవ పాఠాలు నేర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు కె.అనూష, ఎస్కె.హఫీజు తున్నిసా, కె.హర్షనందిని, ఎ.లీలా నాగజ్యోతి, వైష్ణవి, రైతులు కర్రి సత్యనారాయణ, కర్రి రాజుబాబు, కర్రి భాస్కరరావు, కోన వెంకటరమణ, కర్రి పరశురామ్, జాజిమొగ్గల కృష్ణ, కర్రి వీరభద్రరావు, ఉంద్రు వెంకటేశ్వరరావు, ఇంటి వీరప్రభ, కోన రాంబాబు, రామజోగి, కర్రి బుల్లి గంగ, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- న్యాయమూర్తి విజయదుర్గ**



నర్సాపురం,మేజర్‌న్యూస్ :ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు డిసెంబర్ నెల 14వ తారీకున నర్సాపు రంలోని అన్ని కోర్ట్ సముదా యాలలోజాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు నర్సాపురం 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ పత్రికలకు తెలిపారు. ఆయా కోర్టులలో ఉన్న రాజీపడతగిన అన్ని క్రిమినల్ కేసులు,కుటుంబ తగాదాలు,సివిల్ భూ తగాదాలు,చెక్ బౌన్స్ కేసులు,మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు మొదలగునవి రాజీ చేసుకోవచ్చును. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు వారి వారి న్యాయవాదుల ద్వారా గాని, సంభందిత పోలీసు వారిని లేదా న్యాయ సేవాదికారా సంస్థ ను గానీ సంప్రదింగలరని తెలిపారు. బ్యాంక్,బి.ఎస్.ఎన్.ఎల్ కు సంభందించిన లావాదేవీలు ప్రి లిటిగేషన్ కేసుల క్రింద సెటిల్ చేసుకోవచ్చును. వర్చువల్‌గా కేసులు రాజీ చేసుకొనే వెసులుబాటును ఉన్నత న్యాయస్థానాలు కల్పించినట్లు న్యాయమూర్తి పి.విజయ దుర్గ పత్రికలకు తెలిపారు.

## కొవ్వాలిలో యువకుడి ఆత్మహత్య



దెందులూరు,మేజర్‌న్యూస్: దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో సాయి అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అన్న సమాచారం.పూర్తి వివరాలు అందవలసి ఉంది.

## తీర ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలి

**- మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయకర్**



నరసాపురం,మేజర్ న్యూస్ : సముద్ర తీర ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను శాసనసభ్యులు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు బుధవారం మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని నరసాపురం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే నాయకర్ తెలిపారు. ఈ సమావేశంలో తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అన్న సమారాధన



కైకలూరు, మేజర్ న్యూస్: కైకలూరు గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేచేసి ఉన్న. శ్రీ కామాక్షి అమ్మవారు 38వ శరన్నవరాత్రులు మహొత్సవములు ముగించుకుని ఈరోజు అమ్మవారి అన్నసమారాధన పాల్గొన్న తెలుగు యువత అధ్యక్షులు పూల రామచంద్ర రావు (రాజి) ఆయన మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలను అత్యంత వైభవపేతంగా నిర్వహించారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ చైర్మన్ టేకి వెంకట సత్యనారాయణ చేశారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై కలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు అను పోజు నాగేశ్వరరావు,అనుపోజు రామకృష్ణ, టేక్ వెంకట సత్యనారాయణ,పాండురంగ విటల్, విజయేంద్ర, విశ్వనాధ్, బ్రహ్మాజీశ్రీనివాస్,స్వర్ణకార సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## హౌసింగ్ డిఇగా సువర్ణరాజు బాధ్యతల స్వీకరణ

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం హౌసింగ్ డిఇగా బి.సువర్ణరాజు విధులలో చేరారు. ఈయన సాధారణ బదిలీలలో భాగంగా పోలవరం నుండి పెద్దాపురం హౌసింగ్ డిఇగా రావడం జరిగింది. ఈయన హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులలో చేరిన డిఇ సువర్ణరాజును పెద్దాపురం హౌసింగ్ ఏఇలు అత్తిలి ప్రసాద్, ఒగ్గు శ్రీనివాసరావు, ఐ.వి.సురేష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, దుర్గా శ్రీరాములు, ఈశ్వరుడు, తదితరులు ఈయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

## కట్టమూరులో పొలంబడి కార్యక్రమం

**- పాల్గొన్న వ్యవసాయాధికారులు**

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎపిఎంఐపి పిడి ఎన్.వరప్రసాద్, పెద్దాపురం డిటిఎ ఎఫ్‌టిసి (బిబిఎస్‌సి హరి) పాల్గొని మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు. బి.బి.ఎస్.సి.హరి తెలుపుతూ భాస్వరం, ఎరువుల వాడకం, ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే కషాయాల ప్రాముఖ్యత తెలియజేశారు. ఎపిఎంఐపి వరప్రసాద్ ఉద్యానవన పంటలకు స్ప్రింక్లర్ల సబ్సిడిపై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ ప్రసాద్, స్రవంతి, వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, రైతులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 30 వరకు బిజెపి సభ్యత్వ నమోదు




పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక సరస్వతి శిశు మందిర్లో భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ అధ్యక్షతన సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ నెల 30వ తేదీకు వరకు గడువు ఉంది,గనక సభ్యత నమోదు ఈ 5 రోజులు విసృతంగా చేయాలని కోరారు. సుమారు 63 మందితో క్రియాశీల సభ్యులుగా అర్హులైనరు ఉన్నారని,అందరి సమిష్ఠ కృషి వల్ల సుమారు 9 వేల పైచిలుకు సభ్యత నమోదైనవని తెలిపారు, క్రియాశీల సభ్యులు మామిడి శివయ్య హాజరయ్యారు, కొల్లి కొండ ప్రసాద్,కొణిజేటి గుప్తా ,ఉన్నమట్ల కబద్ధి ,అడ్డాల తులసీదాస్ ,మల్లవోలు సురేష్, బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి,కరాటి లక్ష్మీనారాయణ, దుడే హరినాథ్, చెరుకూరి శ్రీనివాస్ బోడ కనకరాజు దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

## జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ పోస్టుల నోటిఫికేషన్ రద్దు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ కోర్టులలో స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లను హైకోర్ట్ వారి ఉత్తరువుల ననుసరించి రద్దు చేసినట్లు జిల్లా జడ్జ్ సి.పురుషోత్తం కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పారిశుధ్యం మెరుగుకు చర్యలు : కమిషనర్




నరసాపురం,మేజర్ న్యూస్: పట్టణంలోని పారిశుధ్యన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య అన్నారు. వార్డులలో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అన్నివార్డులలో మురికి నీరు నిల్వ లేకుండా డ్రైయినేజీలలో సీడ్ ని తొలగిస్తున్నామన్నారు. వార్డుల్లో పేరుకుపోయిన చెత్త చెదారాలను జి సి పి ద్వారా తీస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్. ప్రసాద్.కిశోర్.సచివాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



**- బాణసంచా అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు**
**- పిఠాపురం రూరల్ ఎస్సై ఎల్.గుణ శేఖర్**

పిఠాపురం, మేజర్ న్యూస్ : దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయించే వ్యాపారులు ఫైర్, పోలీస్, రెవిన్యూ అనుమతులు తీసుకోవాలని, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిలువచేసినా, తయారుచేసినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా... చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం రూరల్ ఎస్సై ఎల్. గుణ శేఖర్ హెచ్చరించారు. మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ... నివాస గృహాల మధ్య, రద్దీ ప్రాంతాల్లో... బాణాసంచా తయారు చేయరాదని, నిల్వచేయరాదని, విక్రయించరాదని అన్నారు. బాణాసంచా తయారు చేసేవారు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, తయారు చేసిన బాణసంచా నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తగిన అనుమతులు పొందిన బాణసంచా విక్రయదారులు మాత్రమే తగు జాగ్రత్తలతో బాణసంచాను విక్రయించాలని, అనుమతి లేనివారు బాణాసంచా విక్రయించరాదన్నారు. నివాస గృహాల మధ్య ఎక్కడైనా అక్రమంగా బాణసంచాను నిలువ చేసినా, తయారు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## క్రీడలు విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**




కాకినాడ, మేజర్ న్యూస్ : క్రీడలు విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జగన్నాథపురం అన్నవరం సత్యదేవ ఉమెన్స్ కాలేజీలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని టైక్వాండ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీ పోటీలను ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడలో జాతి స్థాయి క్రీడాకారులు ఉన్నారని, క్రీడలో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా అనేక ఉన్నతమైన లక్ష్యాలను సాధించి స్థిరపడ్డారని, గతంలో టైక్వాండ క్రీడాకారులకు స్పోర్ట్స్ కోట ఉండేది కాదని క్రీడాకారులందరు కోరడంతో టైక్వాండని స్పోర్ట్స్ కోటలో పెట్టాలని కోరడం జరిగిందని ఇప్పుడు టైక్వాండకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కేటాయించడం జరుగుతుందని, సుమారు రూ. 66 కోట్ల రూపాయలతో కాకినాడ జగన్నాథపురం లోని నూతనంగా స్టేడియంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చాలామంది శరీర దృఢంగా ఉన్నవారికి కరోనా దగ్గరికి రాలేదని, దృఢంగా లేనివారు కరోనా బారిన పడి మరణించారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.సువర్చల, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అబ్జర్వర్ వర్మ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ వసంత లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ పరిమళారాణి, కోచ్ లక్ష్మణ్, చింత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాయిన్ బాక్స్..వెబ్ సీరియల్

**..పాత జ్ఞాపకాలను గుర్తు చేసే కథనం**

కాకినాడ,మేజర్ న్యూస్: ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటారు పెద్దలు .అలాగే కొత్తక వింత .పాతొక రోత అని కూడా అంటారు .కానీ పాత జ్ఞాపకాలు మనుషులను కదిలించి వేస్తాయి. చిన్ననాటి సంఘటనలు హృదయంలో పదిలంగా ఉండిపోతాయి. సెల్ ఫోన్ వచ్చిన తర్వాత ఎన్నో వస్తువులు, మధుర అనుభూతులు దూరమైపోయాయి. గతంలో ఎవరికైనా ఫోన్ చేసుకోవాలంటే రోడ్డు మీద ఉండే కాయిన్ బాక్స్ వద్దకు వెళ్లి అందులో రూపాయి కాయిన్ వేసి మాట్లాడాలి. కట్ అయిన తర్వాత మళ్లీ రూపాయి కాయిన్ వేయాలి. ఇలాంటి మధురమైన రోజులు సెల్ ఫోన్ మిస్ చేసింది. ఇలాంటి నేపథ్యంలో కాయిన్ బాక్స్ పేరిట శ్రీకాంత్ ప్రొడక్షన్స్ సంస్థ వెబ్ ఫిల్మ్ తీస్తోంది. శ్రీకాంత్, రవిరాజు, మౌనిక షణ్ను కలిసి నెంట్ క్రియేషన్స్ పేరిట తీస్తున్న ఈ ఫిల్మ్ గురువారం విడుదల కానుంది.

.. మనిషి ఎంత ఎదిగినా, కోట్లకు అధిపతి అయినా, పేదరికంలో ఉన్నా తన చిన్ననాటి సంఘటనలు మాత్రం మర్చిపోలేరు. స్వీట్ మెమరీస్ గా గుర్తుపెట్టుకుంటారు. చిన్ననాడు పాఠశాలకు వెళ్లి ఇంటిపేర్లతో పిలుచుకునే రోజులు, కొంత ఎదిగిన తర్వాత టీచర్లను ఏడిపించిన రోజులు, అదేవిధంగా క్లాస్ ఎగ్గొట్టి సినిమాలకు వెళ్ళిన రోజులు ఇలా ఎన్నో సంఘటనలు. అదేవిధంగా ఇప్పటి తరహాలో మాదిరిగా మల్టీప్లెక్స్ లు లేవు. నేలమీద కూర్చుని సినిమా చూసిన రోజులు. ఇలాంటి సంఘటనలు గుర్తు చేసుకుంటేనే మనసు పులకించిపోతుంది. నేటి తరానికి ఇవేమీ తెలియదు. అందుకోసమే కాయిన్ బాక్స్ పేరిట ఈ సినిమా తీస్తున్నారు. కాయిన్ బాక్స్ దగ్గర లవర్స్ గంటలు తరబడి మాట్లాడుకునేవారు. రూపాయి కాయిన్ కోసం పరుగులు పెట్టేవారు. దీనిని ఇతిమిద్దంగా తీసుకుని యూనిక్ కంటెంట్ తో యూట్యూబ్ ఛానల్ లో ఈ ఈ కథనం ముందుకు వస్తోంది .ఒక్కసారి కాయిన్ బాక్స్ చూస్తే ప్రతి ఒక్కరు తిరిగి తమ పాత రోజుల్లోకి వెళ్ళిపోవడం ఖాయం.

# దానవారిగూడెంలో రీ సర్వే గ్రామసభ నిర్వహణ



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: మండలంలోని వంకవారి గూడెం సచివాలయం వద్ద రీ సర్వే గ్రామ సభ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ కుంజా పార్వతీ అధ్యక్షత వహించగా రెవిన్యూ శాఖ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కె రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని దానవారిగూడెం, వంకవారి గూడెం గ్రామాలలో రీ సర్వేలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గిరిజనుల భూమిలో గిరిజనేతరులు ఆన్ లైన్‌లో ఉన్నారని కుంజ రాధాకుమారి మరో 15 మంది కలిసి వినతిపత్రం అందించారని ఆయన తెలిపారు. వంకవారి గూడెం గ్రామంలోని పుంత రోడ్డుకు సంబంధించిన భూమికి ఉన్నా రికార్డును కూడా పరిశీలించాలని అర్జీ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకవారి గూడెం విఆర్ఓ. భోగి రాజు, కామయ్యపాలెం విఆర్ఓ ఎస్.కె.లాల్ పాషా, గ్రామ సర్వే కె.వీరాస్వామి ,సచివాలయ పంచాయతీ సర్వే రామ సీత, మండల ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్ వంశీ,కుంజ చిన్నరాముడు,తెల్లం దుర్గారావు ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫెన్ సింగ్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

కైకలూరు,మేజర్ న్యూస్, కృష్ణ యూనివర్సిటీ పెన్ సింగ్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలు ప్రారంభం.. స్థానిక వై.వి.ఎన్.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ మేట్, మెన్,ఉమెన్ పెన్ సింగ్ టోర్నమెంటును కైకలూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతనము అయిన ఈ క్రీడలను విద్యార్థిని, విద్యార్థులు అవలంబించి ఎక్కువమంది క్రీడాకారులు(50 మందికి పైగా) పాల్గొనడం అభినందనీయమని క్రీడా స్ఫూర్తితో విద్యార్థిని, విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ క్రీడలకు సెలక్షన్ కమిటీ మెంబర్స్‌గా డాక్టర్ మణి ప్రసాద్ పి.డి. డిగ్రీ కాలేజీ మొవ్వ,గోపి పి.డి ఏ.ఎన్.ఆర్ కాలేజీ గుడివాడ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెన్ సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ కృష్ణమోహన్ క్రీడాకారులకు నియమ నిబంధనలు వివరించారు. కళాశాల పి.డి శివ నాగరాజు మాట్లాడుతూ ఇక్కడ సెలక్షన్ అయిన విద్యార్థులు నవంబర్ 6వ తేదీన జమ్మూ కాశ్మీర్లో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడాకారుల నుంచి విశేష స్పందన వచ్చిందని కళాశాల ఇంచార్జ్ డాక్టర్ ఎం.హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయ ప్రకాష్ ఆర్.జల బాబు పాల్గొన్నారు.